ఈనాడు
తూర్పుగోదావరి
శుక్రవారం 21 డిసెంబరు 2018 16 పేజీలు

# క్రీడోత్సాహం

## జ్ఞానభేరి ఆటల పోటీల ప్రారంభం

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: జ్ఞానభేరి కార్యక్రమాన్ని పురస్కరించుకుని కాకినాడ జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లాలో గల ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు వివిధ విభాగాల్లో క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. పోటీలను జిల్లాలోని సూరంపాలెం ఆదిత్య కళాశాల, ప్రగతి ఇంజినీరింగ్, గైట్ కళాశాలల్లో ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించగా, జేఎన్‌టీయూకేలో షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీలు జరిగాయి.



టేబుల్ టెన్నిస్ పోటీల్లో తలపడుతున్న జేఎన్‌టీయూ-ఐడియల్ జట్ల క్రీడాకారులు

✤ కాకినాడలో జరిగిన పోటీల్లో షటిల్ బ్యాడ్మింటన్‌లో పురుషులు, మహిళల విభాగంలో 42 జట్లు పోటీపడ్డాయి. పురుషుల విభాగంలో జేఎన్‌టీయూకే, బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల(ఓడలరేవు), బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల(రాజమహేంద్రవరం), ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల(కాకినాడ) జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. మహిళల విభాగంలో ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల కాకినాడ విజేతగా, జేఎన్‌టియూకే రన్నర్‌గా నిలిచాయి.

✤ షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో పురుషులు, మహిళల విభాగంలో 16 జట్లు పోటీపడ్డాయి. పురుషుల విభాగంలో జేఎన్‌టీయూకే విన్నర్‌గా, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల రన్నర్‌గా నిలిచాయి. మహిళల విభాగంగా జేఎన్‌టీయూకే విన్నర్‌గా, ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల రన్నర్‌గా నిలిచాయి. విజేతలకు ఈనెల 26న కాకినాడలో జరిగే జ్ఞానభేరి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణంరాజు(బ్యాడ్మింటన్), సింగరాజు(టీటీ), శ్యామ్‌కుమార్(స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ), వెంకటేశ్వరరావు(పీడీ)ల పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి.



షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తలపడుతూ...